**NATIONAL SRVICE SCHEME**

## REPORT ON ANTIRAGGING AWARENESS PROGRAM.

NAME OF THE UNIVERSITY/COLLEGE : GOVERNMENT DEGREE COLLEGE, PORUMAMILLA.

NAME OF THE PRINCIPAL :Sri.R.ADINARAYANA REDDY

Name and Date of the Event : **ANTIRAGGING AWARENESS PROGRAMME on 30-07-2019.**

Theme :RAGGING IS A CRIME-PUNISHMENT IS JAIL.

Organized by :NSS UNIT,GDC PORUMAMILLA.

Program Officer. : Sri.N.B.SivaRami Reddy,

No. of Students participated : 148 (NSS VOLUNTEERS& OTHER STUDENTS)

GOVT.Degree College PORUMAMILLA NSS UNIT Programme Officer Sri.N.B.Sivarami Reddy garu Conducted ANTIRAGGING AWARENESS PROGRAM under the guidance of principal Sri .R.Adinarayana Reddy garu.In this program Porumamilla police station C.I. Sri.Mohanreddy garu attended as a chief guest.He explained different types of ragging activities and there punishments.Our principal explained importance of Antiragging in the institution , before end of the program "TREE PLANTATION"started by C.I.Mohanreddy garu along with NSS VOLUNTEERS and NCC CADETS. At the end of the program Refreshments were served to all the students .



















## భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**పోరుమామిళ్ల, న్యూస్‌టుడే:** ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీఐ మోహన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జూనియర్లకు సీనియర్ విద్యార్థులు తగిన సలహాలు, సూచనలు చేయాలని చెప్పారు. చట్టవ్యతిరేకమైన ర్యాగింగ్ చేయడం తగదన్నారు. ర్యాగింగ్ చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ సెల్ సమన్వయకర్త శివరామిరెడ్డి, ఎన్‌సీసీ సమన్వయకర్త జమాల్‌బాషా, పీడీ మహబూబ్‌బాషా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మోహన్‌రెడ్డి



శీనప్పబావి వీధికి వెళ్లేదారిలో నిల్వ ఉన్న మురుగునీరు

## ర్యాగింగుకు పాల్పడితే కఠిన చర్యలు

పోరుమామిళ్ల, జూలై 30 : కళాశాలలో చదివే విద్యార్థులు తోటి విద్యార్థులపట్ల స్నేహభావంతో మెలగాలని, ర్యాగింగ్ భూతాన్ని పారదోలాలని పోరుమామిళ్ల సీఐ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ర్యాగింగ్‌కు పాల్పడరాదనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులపట్ల స్నేహభావంతో ఉండాలన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి, శివరామిరెడ్డి, జమాల్ బాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న సీఐ మోహన్‌రెడ్డి

# మొక్కలను పెంచాలి



మొక్క నాటుతున్న సీఐ

పోరుమామిళ్ల : ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలని, మానవాళి మనుగడలో మొక్కలు ఎంతో కీలకమని సీఐ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సీఐ సందర్శించి అధ్యాపకుల సమక్షంలో విద్యార్థులకు ర్యాగింగ్, ర్యాగింగ్ చేసిన వారికి విధించే శిక్షల గురించి వివరించారు. అనంతరం సలహాలు, సూచనలు ఇచ్చారు. కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఐడబ్ల్యూ శంకరాచారి, కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి, అధ్యాపకులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.